Regd No H.NB. 18    విడిప్రతి 60 పైసలు    27-3-1981 శుక్రవారం

**రామా స్టీల్ ట్రేడర్స్**
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3
ఫోన్ : 2017, 2108 రెసి : 1214
మావద్ద బార్‌స్టీల్, రౌండ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుపసామానులు హోల్‌సేలుగా సరసమైన ధరలకు లభించును సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 52    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 13

మంచి వర్కింగ్ కండిషన్‌లోనున్న పిండిమిషను యూనిట్ అమ్మబడును
★
ఫోన్ : 2420
విమల్ శిల్క్ హౌస్
నెల్లూరు

# పంచాయితీ ఎన్నికలకు ముహూర్తం కుదిరింది!

* ఎట్టకేలకు జూన్ 9 తేది
పార్టీ టిక్కెట్లు యిస్తారంటున్నారు!
* శాసనసభ్యుల సిఫారసులకు విలువ!
* అభ్యర్థుల నిర్ణయం కత్తిమీద సాము!

**మా రాజకీయ పరిశీలకుడు**

ఎట్టకేలకు పంచాయితీ ఎన్నికలకు ముహూర్తం నిశ్చయమైంది. ఇంతలో ఏ విఘ్నాలూ లేకపోతే, ఏ అవాంతరాలూ కల్గకపోతే, అంతా క్షేమంగావుంటే. జూన్ 9 తేది (ఈ సంవత్సరమే) రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల తంతు సజావుగా జరిగిపోతుంది.

వినాయకుడి పెళ్ళికి ఎన్ని వాయిదాలు పడ్డాయో మనకు తెలియదుగానీ, ఈ పంచాయితీ ఎన్నికలంటే ఎక్కువేమీ పడివుండవు. ఎన్నికలు జరుపుతాను జరుపుతానంటూనే వెంగళరావుగారు వెళ్ళారు: చెన్నారెడ్డిగారూ విస్మరించారు. చెన్నారెడ్డిగారైతే ఇదుగో రేపు, అదిగో మాపు అని ఊరించి ఊరించి, వాయిదాల వేసివేసి, కడకు ఆ జోలికి పోకుండానే దిగిపోయ్యారు. తర్వాత వచ్చిన అంజయ్యగారుకూడా, రాగానే పంచాయితీ ఎన్నికలు జరుపుతానని హామీ యిచ్చినా, అవి జరిగేంతవరకు నమ్మకం లేదనే అభిప్రాయం పరిశీలకుల్లోనేకాదు, పల్లెల్లోకూడా ఏర్పడింది. పంచాయితీఎన్నికలన్నమాట ఎత్తితేనేచాలు, ఏవో ఆటంకాలు, అడ్డంకులు! కరువుతో జనంఅల్లాడిపోతుంటే ఇప్పుడు ఎన్నికలేమిటన్నారు; గుక్కెడు మంచినీళ్ళిస్తేనేవాళ్ళం నోరు తెరిచి ఓట్లెట్లా అడగ్గలం అన్నారు; కొత్త ప్రభుత్వం యింతదాకా స్థిమితపడనే లేదే. అప్పుడే ఎన్నికలంటే ఎట్లా - అని మరికొందరన్నారు. మొత్తంమీద కాంగ్రెస్ ఐ శాసనసభ్యులు యిప్పట్లో ఈ బెడదెందుకన్న ధోరణి కనబర్చారు. వారి ధోరణిచూచి, శాసనసభ్యులు పల్లెల ముందుకు వెళ్ళడానికి జంకుతున్నారా అని అనుమానపడవలసి వచ్చిందికూడా!

పైగా ఇప్పట్లో ఎన్నికలు లేకుండా, శాసనసభ్యులకే మరికొంత పెత్తనం యిస్తే బాగుంటుందనే అభిప్రాయంకూడా రాకపోలేదు. సమితులు, జి. ప. లు ఏర్పడితే, తమ తిరుగులేని అధికారం, పలుకుబడి వల్పవైపోతుందనే భయం కూడా శాసనసభ్యుల్లో వ్యక్తంకాకపోలేదు. ఇవ్వ ఐతే అన్నిటికీ కామేదిక్కు, ప్రజా ప్రాతినిధ్యంలో తమదే ఏకచ్ఛత్రాధిపత్యం. పంచాయతీ ఎన్నికలు జరిగితే, ప్రజలకు మరింత సన్నిహితమైనవారు రంగంలోనికి రావడమేకాక, వాళ్ళకు పాలనాధికారాలుకూడా వుంటాయి, కాబట్టి తమ ప్రత కొంత తగ్గవచ్చునని అభిప్రాయంతో, వీరైనంతవరకు పంచాయితీ ఎన్నికల్ని వాయిదా వేయించాలనిచూశారు.

ఐతే ఎందువల్లనో అంజయ్యగారు ఈ సంవత్సరంలోనే పంచాయతీ ఎన్నికలు జరపాలని నిశ్చయించారు. తొలుత

—కొరవ 7 వ పేజీలో

"వెంకటరమణలో ఫలహారం, కాఫీ సేవించి చూడు
ఆనందం వుత్సాహం నీలో రాగాలుపాడు"

★ రుచి శుచిగల శాకాహార వంటకాలు
★ ఆదరణ పూర్వకమైన వడ్డన
★ సేద తీర్చే పానీయాలు
★ అన్ని శుభకార్యాలకు విందు ఆర్డర్లస్వీకారం

**వెంకటరమణ విలాస్**
శాకాహార ఫలహార భోజనశాల
పొగతోట – నెల్లూరు – ఫోన్ : 1637
ప్రొపయిటరు : వి. హెచ్. బాబు.
☞ పార్శెలు ప్రత్యేక విభాగము కలదు.

**United Typewriters**

Approved by Govt. of A. P. Repairs & Reconditioning of All Typewriters, Duplicators & Calculators.

M. PENCHALAIAH
ACHARI ST.,
Opp. State Bank of India NELLORE - 524 001

# నెల్లూరు జిల్లా జనాభా ఇరవై లక్షలు దాటింది!

నెల్లూరు జిల్లా జనాభా పదేళ్ళలో నాలుగు లక్షలు పెరిగింది. 1981 జనాభా లెక్కల ప్రకారం, నెల్లూరు జిల్లా జనసంఖ్య 20 లక్షల 4 వేల 914. వీరిలో పురుషులు 10 లక్షల 13 వేల 474. స్త్రీలు 9 లక్షల 91 వేల 440. ఆడవాళ్ళు 49 శాతమైతే, మగవాళ్ళు 51 శాతం. జనాభాలో కూడా పురుషాధిక్యతే.

తాలూకావారీగా చూస్తే మొదటిస్థానం బుచ్చిరెడ్డిపాలెంది, చివరి స్థానం రాపూరుది. కడకు జనసంఖ్యలో కూడా వెనుకబడివుందన్నమాట రాపూరు తాలూకా. తాలూకావారీ జనాభా వివరాలు చూడండి–

2,02,773. స్త్రీలు 1,92,524 మంది పెరిగారు.

ఎనభయ్యేళ్ళలో నెల్లూరు జిల్లా జనాభా రెండున్నర యింతలు పెరిగింది. 1901 లో జిల్లామొత్తంజనాభా 12 లక్షల 80 వేల 841 వుండేది. అప్పట్లో కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు కూడా జిల్లాలో కలిసివుండేవి. ఆ నాలుగు తాలూకాల జనాభా తీసేస్తే, 1901 లో జిల్లా జనాభా 8 లక్షల 79 వేల 196. అంటే 1901 నాటికి నేటికి జిల్లా జనాభా 11 లక్షల 25 వేల 718 పెరిగిందన్నమాట.

- పదేళ్లలో 4 లక్షలు-
  80ఏళ్లలో 11లక్షలు
- బుచ్చిది ప్రథమస్థానం
- రాపూరు వెనుకబడిన ప్రాంతమే!
- నెల్లూరు టౌన్ 2 లక్షల 37 వేలు!
- విద్యావంతులు–
  - ★ జిల్లాలో 6 లక్షలు
  - ★ బుచ్చి ఫస్ట్-
  - ★ రాపూరు లాస్ట్

## చుక్కలంటుతున్న 1981 జనాభా లెక్కలు

| | |
|---|---|
| బుచ్చి | 1,40,595 |
| కోవూరు | 1,33,414 |
| ఆత్మకూరు | 1,26,656 |
| కావలి | 1,26,567 |
| (టౌన్ కాకుండా) | |
| ఇందుకూరుపేట | 1,24,229 |
| గూడూరు | 1,19,916 |
| (టౌన్ కాకుండా) | |
| వెంకటగిరి | 1,14 614 |
| ఉదయగిరి | 1,11,879 |
| నాయుడుపేట | 1,10,502 |
| సూళ్ళూరుపేట | 1,05,614 |
| వింజమూరు | 1,04,592 |
| వాకాడు | 94,289 |
| నెల్లూరు | 93,289 |
| (టౌన్‌కాకుండా) | |
| పొదలకూరు | 92,872 |
| రాపూరు | 76,345 |

జిల్లాలోని మూడు మునిసిపల్ టౌన్ల జనాభా యిదీ–

| | |
|---|---|
| నెల్లూరు | 2,36,879 |
| కావలి | 48,036 |
| గూడూరు | 44,635 |

టౌన్ జనాభానుకూడా తాలూకాల్లో కలిపితే, నెల్లూరుది ప్రథమస్థానమవుతుంది; జనాభా 3 లక్షల 30 వేల 168. ద్వితీయ స్థానం కావలి– లక్ష 74 వేల 692. తర్వాత గూడూరు– లక్ష 64, 552.

1971 జనాభాతో పోల్చుకుంటే ఈ పదేళ్ళలో 3 లక్షల 95 వేల 297 మంది పెరిగారు. వారిలో పురుషులు

1911 నాటి జిల్లా జనాభా 8 లక్షల 95 వేల 896. (కందుకూరు, కనిగిరి డివిజన్లను మినహాయించి). అంటే అప్పటికి యిప్పటికి 11 లక్షల 9 వేల 18 మంది పెరిగారన్నమాట. అట్లనే 1921 నాటికి (9,33,643) అప్పటికి 10లక్షల 71 వేల 271 మంది పెరిగారు. 1931 జనాభా 10 లక్షల 9 వేల 199. అప్పటికి యిప్పటికి 9 లక్షల 95 వేల 715 మంది పెరిగారు. 1941 జనాభా 10లక్షల 90 వేల 462. నాటికి నేటికి పెరుగుదల 9లక్షల 14వేల 452 మంది. 1951 కి (జనాభా 12 లక్షల 17 వేల 449) యిప్పటికి 7 లక్షల 87 వేల 465 మంది పెరిగారు. 1961 జనాభా 13 లక్షల 99 వేల 596. ఈ ఇరవై యేళ్ళలో 6 లక్షల 5 వేల 318 మంది పెరిగారు.

అంటే స్థూలంగా చూస్తే ఈ జిల్లా జనాభా పదేళ్ళలో 4 లక్షలు. ఇరవయ్యేళ్ళలో 6 లక్షలు. ముప్ఫయ్యేళ్ళలో 8 లక్షలు. నలభయ్యేళ్ళలో 9 లక్షలు. యాభయ్యేళ్ళలో 10 లక్షలు. అరవయ్యేళ్ళలో 11 లక్షలు. డెబ్భయ్యేళ్ళలో 11 లక్షల చిల్లర. ఎనభయ్యేళ్ళలో 11లక్షల 26 వేలు పెరిగిందన్నమాట.

టైఫాయిడ్ కొరికి పెరిగే జ్వరం గుర్తుకొస్తుంది. ఈ జనాభా పెరుగుదల చూస్తుంటే. లక్షలు వేలు అంటూ పెద్ద పెద్ద అంకెల్లో చూస్తే తెలియదుగానీ. పదేసి ఏళ్ళకు జనాభా ఎంతశాతం పెరుగుతుందో

– కొరవ 10 వ పేజీలో

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు ఫత్తేఖాన్‌పేట ఆరిగెలవారివీధి రోడు నెం. 23/775 లో 30 అంకణముల స్థలంలో 12 అంకణముల కట్టబడిగలిగిన రెండు పోర్షన్ల రేకుల ఇల్లు అమ్మబడును. మునిసిపల్ కుళాయి, కరెంటు సౌకర్యము కలదు.

జయ లటో సీడ్స్
కె. వి. ఆర్. పెట్రోలు బంకు దగ్గర,
17/308 ట్రంకురోడ్డు - నెల్లూరు - ఫోన్: 1342.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ - రాయపేట, మద్రాసు-14.
నెల్లూరు శ్రీరామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ - సికిందరాబాద్.

## టైలరింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

అధునాతన శాస్త్రీయ పద్ధతులతో టైలరింగ్‌లో శిక్షణతో కూడిన ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును
వివరములకు సంప్రతించండి

VISIT:
**UNITED TAILORS**
Gupta Agencies Up-Stairs
TRUNK ROAD - NELLORE-524 001.
FOR
LATEST & PERFECT
B. Rammohan Singh - Master Tailor.

ఫోన్ : 445, 436
నన్నకారు రైతులపాలిటి వరప్రసాదిని



మిట్సుబిషి. పవర్ టిల్లర్లు
అమ్మకం మరియు సర్వీసునకు
— సంప్రదించండి —
ఇండస్ట్రియల్ ఇంజనీర్స్
(అథరైజ్డ్ డీలర్స్)
ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు.

Newly Appointed Dynamic Dealer:

**REDDY & REDDY**

TRUNK ROAD — NELLORE

Off. : 666 — Phones — Res. : 1100

85 Ltr. | 165 Ltr. | 300 Ltr. SD | 300 Ltr. DD | 380 Ltr. DD



FOR: Better living starts with
HALLWYN
REFRIGERATORS WITH EXCELLENT SERVICE

# శుక్లనీతిసారం

కేంద్ర మంత్రివర్గంనుంచి వి. సి. శుక్లను వైదొలగించడం ఏమంత ఆశ్చర్యకరమైన పరిణామంకాదు. పైగా అది ఊహించదగిన, ఆహ్వానించదగిన పరిణామంకూడా! మధ్యప్రదేశ్ రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నవారు, రచ్చకీడ్చి రచ్చచేస్తున్నవారు శుక్లా. అర్జున్‌సింగ్ ముఖ్యమంత్రి అయినప్పటినుంచి, ఆతన్ని పదవినుంచి దించడానికి శుక్లా శతవిధాల కష్టపడుతున్నారు. కేంద్రంలో మంత్రిగా వుంటూనే, రాష్ట్ర రాజకీయాలలో తలదూర్చేసుకుంటూ, అసంతృప్తి వాదులైన కాంగ్రెస్ ఐ శాసనసభ్యులందర్నీ కూడగట్టి, వారికినాయకత్వంవహించి, రాష్ట్ర ప్రభుత్వంమీద ధ్వజమెత్తడం మొదలుపెట్టారు. కాంగ్రెస్ ఐ లో పుట్టిన ఈ ముసలంవల్ల రాష్ట్రంలో అస్థిరత్వం, అవ్యవస్థ ఏర్పడ్డాయి. కడకు ఇందిరాగాంధీ వారించినా, రాష్ట్ర నాయకత్వంలో మార్పు వుండదంటూ తనమాటనిర్ద్వంద్వంగా ప్రకటించినా, శుక్లా తనపోరుమానుకొనక పోవడమేకాక, 'పోరాటం' కొనసాగించవలసిందిగా తన అనుచరులను ప్రోత్సహించారు. ఈ పరిస్థితుల్లో ఇందిరాగాంధీ కినుకవహించి వాతపెట్టినట్టు, శుక్లాను కేంద్రమంత్రివర్గంనుంచి ఉద్వాసనచెప్పి, గుణపాఠంనేర్పింది.

నిజానికి ఈ గుణపాఠం ఒక్క శుక్లాకేకాదు, రాష్ట్రానికొక శుక్లా వున్నారు. ఆమాటకొస్తే, ప్రతి కాంగ్రెసువాదీ ఎప్పుడో ఒకప్పుడు శుక్లాపాత్ర ధరిస్తున్నారు. ముఠా రాజకీయాలలో తలమునకలయ్యే కాంగ్రెస్ వారందరూ ఈ పరిణామంనుంచి పాఠం నేర్చుకోగల్గితే, దేశం కొంత ప్రశాంతంగా వుంటుంది. కాంగ్రెస్ ఐ తిరుగులేని ఆధిక్యంతో అధికారానికి వచ్చిన మరుక్షణంనుంచి, ముఠా తగవులకు, పదవుల కొట్లాటలకు అది పుట్టినిల్లయిపోయింది. ఒకరు గద్దె ఎక్కడమే ఆలస్యం; దించడానికి మరొకరు సిద్ధం. ఒకరిది అధికారవర్గమైతే, మరొకరిది అసంతృప్తి వర్గం అయి తీరాలి. అది కాంగ్రెస్ సంప్రదాయమైపోయింది. అధికారానికి వచ్చినప్పటి నుంచి, పాలనాబాధ్యత, ప్రజాశ్రేయస్సుకాదు ముఖ్యం; పదవీ పరిరక్షణే ప్రధానం. ఏ క్షణాన తమ సింహాసనం ఒరిగిపోతుందో, తమ కిరీటం తొలగిపోతుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవడం ముఖ్యమంత్రులకు తప్పడంలేదు. తమ పదవిని నిలబెట్టుకోడానికి, ప్రత్యర్థులకు పట్టు దొరకకుండా చెయ్యడానికి, వారు నానా తిప్పలూ పడడం తప్పనిసరి అవుతోందికూడా! దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంలో స్థిరత్వం లోపిస్తోంది. పాలన స్తంభించిపోతోంది.

ఈ పరిస్థితి కంతటికీ మూలకారణం కాంగ్రెస్ ఐ లో క్రమశిక్షణ లేకుండాపోవడం; క్రమశిక్షణను పరిరక్షించాలన్నధ్యాసే నాయకులకు లేకపోవడం.

అధికారం ఒక్కటే పార్టీ ప్రతిష్ఠకు, అస్తిత్వానికి ఆధారమైనప్పుడు, ముఠాతగవులు, అసంతృప్తులూ అనివార్యమవుతాయి. తెల్లంచుట్టూ ఈగలు మూగినట్టు, పదవిచుట్టూ చేరేవారు, తమలోతాము కుమ్ములాడుకోవడంలో ఆశ్చర్యం లేదుగానీ, అది పార్టీ ప్రతిష్ఠను మట్టిపాల్జేస్తున్నా అగ్రనాయకులు కిమ్మనకుండావుంటే, దాని ప్రభావం ప్రభుత్వంమీద, ప్రజలమీదకూడా వుండితీరుతుంది. కాంగ్రెస్ ఐ అధికారంలోవున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలలో చాలవరకు 'పాలించని ప్రభుత్వాలు'గా తయారు కావడానికి ఇదే కారణం.

పార్టీలో ఈ క్రమశిక్షణారాహిత్యాన్ని, ముఠాతగవుల్ని, ఇంత దూరం వచ్చిన తర్వాతనైనా, మందలించడానికి ఇందిరాగాంధీ చర్యతీసుకోవడం సంతోషించదగిన విషయం. ఈ క్రమశిక్షణ చర్య ఒక్క శుక్లాకే కాదు, పార్టీలో సంక్షోభం సృష్టించడానికి ప్రయత్నించే వారందరిమీదా, ముసుగులో గుద్దులాటలు ప్రోత్సహించే వారందరిమీదా, 'అసంతృప్తి'ని రాజేసే వారందరిపైనా తీసుకొంటే, అప్పుడు రాష్ట్రప్రభుత్వాలు కుదుటపడ్తాయి, స్థిరత్వం ఏర్పడుతుంది.

ఒకప్పుడు ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడుగా వుండిన శుక్లాకు ఈ గతి ఎందుకు పట్టిందో గమనిస్తే, కాంగ్రెస్‌వారికి ఇందులోని 'నీతి' ఏమిటో బోధపడుతుంది.

★

# కోటప్పకొండతిరునాళ్లయినా కౌలాలంపూర్ యాత్రఅయినా కుక్షింభరత్వమే!

ఏప్రెల్‌లో జరగబోయే 'ప్రపంచ తెలుగు మహాసభల'పై మీ సంపాదకీయం (మార్చి 13 తేది) చాలాబాగుంది. 'ప్రపంచ తెలుగు మహాసభ' సమాసపైరాన్ని లింగ్విస్టికరంగా ఎత్తిచూపుతూ, దాని అర్థసామంజస్యాన్నిగూడా ప్రశ్నించారు. అంతేకాదు; ఆ మహాసభలచాటున మాటేసుకొనివున్న రాజకీయాల రంగును గూడా రచ్చకీడ్చారు, దాని గుట్టుమట్టులను తేటగా బట్టబయలుచేశారు. గజ్జల మల్లారెడ్డి అన్నట్టు "పెట్టుబడి కట్టుకథకుపుట్ట" దిలార్జెస్ట్ సర్క్యులేషన్ డెయిలీ అని ఉనికిరి కాయులంత అక్షరాలతో తమను తాము అచ్చువేసుకొని చదులుకొంటున్న బడాబడా పత్రికలే ఆపాటి ఇంగితాన్ని చూపించలేకపోయాయి; ఆమాత్రం సున్నితంగానైనా చురకలు తగిలించలేకపోయాయి. మీ ధైర్యాన్ని చిత్తశుద్ధిని మెచ్చుకొనితీరాలి.

కాని ఒక్క మినహాయింపు - తమిళ సోదరుల 'ఉలగై తమిళ సంగం'ను, వాళ్ళ ప్రాంతీయ దురభిమానాన్ని మనవాళ్ల గుడ్డిగా అనుకరిస్తున్నట్లు మీరు వాకొన్నారు. ఇది సరికాదు. ప్రాంతీయ దురభిమానం తప్పుకాని, ప్రాంతీయాభిమానం తప్పుకాదు; ఒప్పే. మనలోలేనిది అరవ వాళ్ళలో వున్నదీ అదే-ప్రాంతీయాభిమానం.

'తమిళ సంగం'! మనలాగ జరపలేదండీ వాళ్ళు. మీరన్నట్లు తమ భాషకు, చరిత్రకు, సంస్కృతికి దోహదపడే విధంగా జరిపారు. నలుమూలల నుండి దిట్టలైన పండితులను రప్పించారు. నేర్పరులైన పెమకరులకు పెద్దపీటవేశారు. వాళ్ళ గాలింపులో తేటపడిన సత్యాలను పేపరుమీద పెట్టించి నిండోలంగంలో చదివించారు. చర్చకు చోటు కల్పించారు. మరి యిదంతా వాళ్లభాషకు, సంస్కృతికి, చరిత్రకు ఏపును- ఊపును ఇచ్చేదనికాదా? మనవాళ్ళు తమిళులను అనుకరిస్తున్నమాట నిజమే అయితే, పండితులను పురికొల్పి, మన భాషకు, చరిత్రకు, సంస్కృతికి పోదినిచ్చేవని చేయించాలి కాదా?

## మేము-మీరు

అనుకరణం మన అల్ప సొత్తు; మంచినికాదు, చెడును మనం అనుకరించేది. అసూయాద్వేషాలు మన పెరటి పంటలు. మనం పెంచుకొని, పంచుకొంటున్నది మన చరిత్రను, సంస్కృతినికాదు; ఆకాశమంత స్వార్థాన్ని, బూదెవంత దురాశను.

కోటప్పకొండ తిరునాళ్లకు, కౌలాలంపూర్ తెలుగుసభలయాత్రకు తేడా ఏమీ లేదు. అక్కడ, ఇక్కడ ఉద్దేశ్యం ఒక్కటే- కుక్షింభరత్వం!

రాపూరు —"వెంకృపా"

★


లయన్ సి. వి. కృష్ణయ్యగారు

324-డి 3 లయన్స్ జిల్లాకు గవర్నర్‌గా ఎన్నికైన సందర్భంగా వారి దంపతులకు మా

శుభాకాంక్షలు

*

గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి, బుచ్చిరెడ్డిపాళెం, కావలి, అల్లూరు, దుగ్గిరాల, రాజంపేట, చుండుపల్లి, రాయచోటి, కోడూరు లయన్స్ క్లబ్బుల సభ్యులు.

లయన్ డాక్టర్ వై. జె. ప్రభాకర రెడ్డి
D. D G.

లయన్ ఆర్. జయపాల్ సింగ్-ప్రెసిడెంట్

లయన్ పి. మదన్‌మోహనరావు-కార్యదర్శి

లయన్ ఎస్. చెంచురామయ్య-కోశాధికారి

-గూడూరు లయన్స్‌క్లబ్



ఫోటోలోనివారు లయన్ గవర్నర్ సి.వి. కృష్ణయ్య, వనజాక్షమ్మ.

# నెల్లూరు మునిసిపల్ బడ్జెట్ మూడుకోట్లు దాటింది!

నెల్లూరు మునిసిపాలిటీ బడ్జెట్ మూడు కోట్లు దాటింది. పైగా లోటుతో పాటు, జనాభాతో పాటు, బడ్జెట్ కూడా బాగా పెరగడం సంతోషించదగిన విషయం.

1981-82 సంవత్సరపు మునిసిపల్ బడ్జెట్ 83,77,628 రూపాయల నిల్వ ధనంతో ప్రారంభమైంది. ఇదొక శుభ సూచకం. ఈఏడాది రు 2,76,20,876లు ఆదాయం రావచ్చని అంచనా వేశారు. అంటే మొత్తం బడ్జెట్ అంచనా రు 3,59,98,501 లు. మునిసిపల్ చరిత్రలోనే ఇంత పెద్ద బడ్జెట్ ఎప్పుడూ లేదు.

ఇందులో, ఈ ఏడాది ఖర్చు రు 2,63,76,878, పోగా రు96,21,678; పైసంవత్సరానికి మిగలవచ్చునని అంచనా వేశారు. కమీషనర్ శ్రీ ఈశ్వరనాథ రామచంద్రారెడ్డి 16 తేది ఈబడ్జెట్ అంచనాను పత్రికలకు విడుదలచేశారు.

ఈ ఖర్చులో రు 88,41,640 లు (33 శాతం) సిబ్బంది జీతభత్యాలకే సరిపోతుంది; 73 లక్షల రూపాయలు (27 శాతం) అభివృద్ధి కార్యక్రమాలకు అందుబాటులోవుంటాయి.

ఖర్చులో మొదటివాటా రోడ్లుభవనాలు. వీటికి 40 లక్షలు కేటాయించారు. నీటి

**1981-82**
**ఆదాయ వ్యయాలు**

పారుదల, డ్రైనేజికి 20 లక్షలు, లైట్లకు ఆరు, మరుగుదొడ్లకు నాలుగు, మార్కెట్లకు ఐదుంబావు లక్షలు కేటాయించారు.

రోడ్లు- టౌను పరిధిలోని కేంద్రాలన్నింటిలో సిమెంట్ రోడ్లు వేశారుకాని, బాలాజీ నగర్, ఏ. సి. నగరాలకు ఇంకా గుంటలు గతుకులు తప్పడంలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో వాటికి విమోచన కలిగిస్తామంటున్నారు, రామచంద్రారెడ్డిగారు. ట్రంకు రోడ్డు, సుబేదారుపేట రోడ్లు బాగా ఇరుకైపోయాయి. వాటిని వెడల్పు చేసే వీలుచూడడం అవసరం. అంతే కాదు, కొత్తరోడ్లు, వేసినవేస్తే వానలకు కొట్టుకుపోయేవిగాకాక కొంచెం గట్టిగా నిలబడేటట్లు వేయాలి. అంతేకాదు, తారు రోడ్లన్నవి కాగితాలమీదే కాకుండా రోడ్ల మీద కూడా 'తారు'గానేవుండడం మంచిది.

ఈ ఏడాది రోడ్లు భవనాల ఖర్చులో చెప్పుకోదగింది-ఏ.సి.నగర్ హైస్కూలు. దీనికి 3 లక్షలతో కొత్తభవనం కడ్తారట, ఈ సంవత్సరం.

నీటిపారుదలక్రింద, స్టోనుహౌసుపేట, బొదలకూరురోడ్లలో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నారు. వీటిలో మొదటిదానికి 10, రెండవదానికి 22 లక్షలు ఖర్చవుతాయట. ఈ ఏడాది అంత అవసరమైతే అంత కేటాయిస్తారట. ఇవి నిర్మించినతర్వాత, బాలాజీనగర్, హరనాథపురం, అంబాపురం నీటికటకట ప్రాంతాలకు మోక్షంకల్గుతుంది. పైవేసవికి ఆశపెట్టుకోమంటారా, కమీషనరుగారూ!

—కొరవ 11 వ పేజీలో

# నేనేమి రాయాలో పాఠకులే నాకు చెప్పారు!

మాలతీచందూర్ సభ.... ఉపన్యాసం ఒక్కటేకాదు, సన్మానంకూడా - నెల్లూరు మహిళామండలిలో!

ఆశ్చర్యమే! 'ప్రమదావనం'లో తప్ప, అరుదుగానైనా మరెక్కడా కనిపించని మాలతీచందూర్ నెల్లూరురావడం సభలో పాల్గొనడం, ఉపన్యసించడం, సన్మానం అందుకోవడం-ఆమెను బాగా ఎరిగినవారు సంబరంగా ఆశ్చర్యపడ్డారు.

ప్రతి ఉగాదికీ జరిగే తిక్కవరపు సుదర్శనరామిరెడ్డి కళాభారతి వసంతోత్సవం ఈసారొక పదిరోజులు ముందుకు జరిగి, మొన్న 24 తేదీన 'ఉగాది విదుషీమణి'గా శ్రీమతి మాలతీచందూర్‌ను సన్మానించింది. నాలుగేళ్ళుగా కాచుకొని వుండట ఈసన్మానం ఆమెకోసం! బెజవాడ గోపాలరెడ్డి దంపతులు-ముఖ్యంగా లక్ష్మీకాంతమ్మగారు - పట్టుబట్టి, ఇప్పటికి ఒప్పించి తీసుకరాగల్గారట ఆమెను! అందులోనే వుందేమో మాలతీచందూర్ గ్లామర్!

ఇరవై ఎనిమిదేళ్ళుగా ఒకేపత్రికలో ప్రతివారం శీర్షిక నిర్వహిస్తున్న రచయిత్రి(త్రి) ఇతరదేశాల్లో ఎవరైనా వున్నారేమో తెలియదుగాని, తెలుగులోమాత్రం ఒక్క మాలతీచందూర్‌గారే! 'ఆంధ్రప్రభ' పత్రిక ప్రమదావనంలో ఆమె ఎంతమంది పాఠకుల ప్రశ్నలకు జవాబులిచ్చిందో, ఎంతమంది సందేహాలను సరైన సమాధానాలతో నివృత్తిచేసిందో, ఎందరి సమస్యలకు సలహాలందజేసిందో, ఎందరు ఆమె ఆదరింపులో సేదదీరారో! ఊహకైనా అందదు! ఆమెను అడగని ప్రశ్నవుండదు, ఆమె సమాధానం ఇవ్వని విషయమూవుండదు. ఆవకాయ నుంచి ఆటంబాంబుదాకా- ఎన్నివిషయాలలో! ఒక్కొక్కసారి ఆమె అందజేస్తున్న సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది ఎక్కడ సేకరిస్తుందా అని! 'ప్రమదావనం' శీర్షిక ఒక ఎన్సైక్లోపీడియాగా మార్చేస్తుంటుం దొక్కొక్కసారి ఆమె!

**నెల్లూరు మహిళా సభలో మాలతీచందూర్**

ఒక్క 'జవాబు' శీర్షికేకాదు; మంచి నవలల్ని పరిచయం చేయడంలోను, మంచి విషయాలు తెలియచేయడంలోను, మంచికథలు రాయడంలోనూ ఆమెకొక ప్రత్యేకస్థానం తెలుగు సాహిత్యంలో.

సరిగ్గా మాలతీచందూర్ మాదిర్నే, పాఠకుల ప్రశ్నలకు జవాబులిచ్చే 'కాలమిస్టు'లు అమెరికాలో ఇద్దరున్నారు. ఇద్దరూ అక్కచెల్లెళ్ళు. అన్నీ, అబీ అనే కలంపేర్లతో పాతికేళ్ళుగా కొన్నికోట్లమంది సందేహాలకు సమాధానాలిచ్చిన ఆ సోదరీమణులను గూర్చి మరొకసారి ఎప్పుడైనా ముచ్చటించుకొందాం.

అవసరంకొద్దీ రచయిత్రి నయ్యానంటుంది మాలతీచందూర్. ముప్పయిరెండేళ్ళ క్రితం మద్రాసు రేడియోకేంద్రంలో బుచ్చిబాబు, పాలగుమ్మి పద్మరాజు తదితరులు తనచేత 'టాక్సు' రాయించేవారట. "అవిధంగా ప్రారంభమైంది నాలో రచన. ఏదో చెప్పాలనే తపన" అన్నారామె. తర్వాత నార్లవెంకటేశ్వరరావుగారు 'ఆంధ్రప్రభ'లో ఆడవాళ్ళకోసం ఏదైనా రాయమని అడిగారట. అట్లా 'ప్రమదావనం' మొదలైంది. ఇరవైఎనిమిదేళ్ళక్రితం.

"ఆరోజుల్లో ఆడవాళ్ళు ఎవరూ ఎక్కువగా రాసేవాళ్ళుకాదు. నాకూ అవకాశం వచ్చింది; రాశాను. అందువల్ల పేరు వచ్చింది; అంతేనంటుందామె. అందులో తన గొప్పతనం, ప్రతిభ, పరిశ్రమ ఏమీ లేనట్టు! పైగా నేనేమిరాయాలో పాఠకులే నాకు చెప్పారంటుంది. పాఠకులడిగే ప్రశ్నలు సమాధానాలకో [illegible] సరస్వతి [illegible]

—కొరవ 10 వ పేజీలో




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్ లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ కేశవు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

# నిమ్మకాయల ఎగుమతికి అవరోధాలు!

రైల్వే వ్యాగన్ల కొరతవల్ల జిల్లాలో నిమ్మకాయల వ్యాపారం పూర్తిగా దెబ్బతింటున్నది. రైల్వేస్టేషన్లో, హోల్‌సేల్ అంగళ్ళలో గుట్టలుగుట్టలుగా నిమ్మకాయలు పడివున్నాయి.

ఈసారి జిల్లాలో నిమ్మకాయలదిగుబడి విస్తారంగా వున్నదట. పంట బాగా వుంది గాని, దాన్ని అమ్ముకోలేకపోతే కష్టంతక రైతులు అల్లాడిపోతున్నారు.

## జిల్లా వార్తలు

ఈసీజనులో ఒక్క గూడూరు స్టేషన్ నుంచే రోజూ రెండువేలబస్తాలు ఎగుమతి అవుతాయట. నెల్లూరు స్టేషను నుంచికూడా దాదాపు వెయ్యిబస్తాలు పోతాయట. వీటికి నెల్లూరునుంచి రెండు, గూడూరునుంచి నాలుగు రైల్వేవార్పులు వ్యాగన్లు కావాలి. ఐతే ప్రస్తుతం నెల్లూరుకు ఒకటి, గూడూరుకు రెండు వ్యాగన్లుమాత్రమే వస్తున్నాయట. అవీ సక్రమంగా రావడంలేదని రైతులు ఫిర్యాదు. మొన్న 10 తేదీనుంచి 18 తేదీ వరకు ఒక్క వ్యాగనుకూడా రాలేదట.

సాధారణంగా మన నిమ్మకాయలు ఢిల్లీ, కాన్పూర్ వంటి ఉత్తర భారతదేశ నగరాలకే ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. ఈ రోజు ఏమాత్రం ఆలస్యమైనా కాయలు రంగుమారి, చెడిపోయి ధర రాదట. అటువంటి పరిస్థితుల్లో రవాణాకు రోజుల తరబడి ఆలస్యం ఏర్పడితే ఇక ఆ రైతులేమైపోవాలి!

ఈ వ్యాగన్ల కొరతవల్ల సరకు లారీలలో రవాణా చేస్తున్నారట. ఇది ఖర్చే కాదు, నష్టంకూడా! లారీ ద్వారా చేరడానికి ఏడురోజులు పడుతుందట; అలాగా సగం సరకు నాశనమైపోతుంది. అంతేకాదు, వ్యాగన్ రవాణాలో బస్తాకు 18 రూపాయలైతే, లారీకి ముప్ఫయి అవుతుందట. ఖర్చేమో అధికమాయె, ధరా సుంతే సరకు చెడితే ఇక ఆ రైతు కొంప గుల్ల కాదా!

ఈరోజు పరిస్థితే చూడండి. నెల్లూరు స్టేషను మూడు రోజులనుంచి ఒక్క వ్యాగనుకూడా రాలేదట. దాదాపు వెయ్యి బస్తాలు స్టేషన్లో పడివున్నాయి. అదిగాక హోల్‌సేల్ అంగళ్ళలో ఇంకొక వెయ్యి బస్తాలు నిలవవుందట. గూడూరులో కూడా ఇదే పరిస్థితి: సాధ్యమైనంతవరకు ఇటు మద్రాసు, బెంగుళూరులకు, అటు విజయవాడ మార్కెట్టుకు లారీలలో తోలేస్తున్నా

—కొరవ 8 పేజీలో

MURTY ENGINEERING COMPANY
Distributors for
ANIL Engines
& SUGUNA Motors
W 16/592/1, Subedarpet Road,
NELLORE - 524 001. Phones: 2189, Resi: 2152
Head Office :
138, R-P. ROAD, SECUNDERABAD - 500 003.

## పోబిడి తెలుపండి



సుమారు 17 సంవత్సరాల వయస్సుగల పైఫోటోలోని అబ్బాయిని ఎవరో చంపి నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా పడుగుపాడు-జమ్మిపాళెం గ్రామముల మధ్య 12-12-80 తేది పడవేసిపోయినారు. ఇప్పటివరకు ఆచూకి తెలియలేదు. ఎవరికైనా వివరములు తెలిసినచో కోవూరు పోలీస్ సబ్-ఇన్స్‌పెక్టర్‌గారికి తెలుపవలయును.

Ref. Cr. No. 152/80 Kovur.

ప్రమదావనంలో మాలతి



24 తేది తిక్కవరపు సుదర్శనారామరెడ్డి కళాభారతి వసంతోత్సవంలో 'ఉగాది విదుషీమణి'గా సన్మానమందుకొన్న మాలతీచందూర్‌తో మహిళామండలి సభ్యులు. ఈ ప్రమదావనంలో మధ్యన చేతిలో సంచితో, కళ్ళద్దాలతో వున్నామె మాలతీచందూర్.

# మహిళాసూపర్‌బజార్ మీద కేసు ఉపసంహరించుకోడానికి లేదు!

### నెల్లూరు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు

సింహపురి మహిళా సూపర్‌బజారు కేసు తిరిగి తిరకాసులో పడిపోయింది. వేరుశనగనూనెలో 70 పాళ్ళు కల్తీ చేశారన్న నేరారోపణతో మహిళా సూపర్ బజారుమీద మోపిన కేసును ఉపసంహరించుకోడానికి వీల్లేదంటూ రెండవ అదనపు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. విద్యాప్రసాద్ మొన్న 24 తేదీన తీర్పు యిచ్చారు.

ఈకేసువెనక చోలెడంత కథవుంది; అదంతా చెప్పందే ఈ కేసు కమామీషు అర్థంకాదు.

1979 అక్టోబరులో కాబోలు నెల్లూరు మునిసిపాలిటీకి చెందిన ఫుడ్ ఇన్స్‌పెక్టరు సింహపురి మహిళా సూపర్‌బజార్ను ఆకస్మికంగా తనిఖీచేసి, కల్తీ వేరుశెనగనూనె పట్టుకున్నారు. శనగనూనెలో 70 శాతం రేపసీడ్ ఆయిల్ (సామాయిల్ అని వాడుక) కలిపి విక్రయిస్తున్నట్లు మహిళా సూపర్ బజారు మీద కేసుపెట్టారు. ఒక్క మహిళా సూపర్‌బజారుమీదనే కాదు, దానికి సరుకులు సరఫరాచేసే శివశంకర ఆయిల్ మిల్లుమీదకూడా కేసు పెట్టారు. మహిళా సూపర్‌బజారు మేనేజింగ్‌డైరెక్టరు శ్రీమతి పి. సరోజిని, చేర్మన్ శ్రీమతి రేబాల దమయంతి, మిగతా సభ్యులు, ఇద్దరు ఉద్యోగులు-మొత్తం తొమ్మిదిమందిని ముద్దాయిలు చేశారు.

ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలైన తర్వాత, దాన్ని ఉపసంహరించుకోవలసిదిగా ప్రభుత్వంవిజ్ఞప్తియించి, మొదట నవంబరు 24 తేదీ ఉత్తర్వు యిచ్చింది; తర్వాత ఫిబ్రవరి 21 తేదీ మరొకసారి ఉత్తర్వులిచ్చింది. కేసు ఉపసంహరించుకోడానికి ప్రభుత్వం చూపుతున్న కారణాలు: ఒకటి-కేసులో సత్తా లేదు. రెండు-కోఆపరేటివ్ స్టోరుమీద కేసుపెడ్తే ప్రజాప్రయోజనాన్ని దెబ్బతీస్తుంది; మూడు-కోఆపరేటివ్ స్టోరు లాభార్జన దృష్టితోకాక సేవాదృష్టితో పనిచేసేసంస్థ.

ఈ మూడుకారణాలతో కేసు ఉపసంహరించుకోదలచామనీ అంటూ, అందుకు అనుమతి యివ్వవలసిందిగా కోర్టును అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. దాని మీద మేజిస్ట్రేట్ ఉత్తర్వుయిచ్చేలోగా ఈ వ్యవహారం శాసనసభలో ప్రస్తావనకు రావడం, వాగ్వివాదం జరగడం యిక్కడ అప్రస్తుతమనుకోండి. ఉపసంహరణకు అనుమతి నిరాకరిస్తూ మేజిస్ట్రేట్ యిచ్చిన తీర్పు మాత్రం ఆసక్తికరంగానేకాదు; ప్రశంసనీయంగాకూడావుంది.

మహిళా సూపర్ బజారుమీద కల్తీనేరం ఆరోపించడానికి ప్రాథమికాధారా లున్నాయని అంటూ, 1979 అక్టోబరు 19 తేదీ నాటి కొనుగోలు బిల్లునుబట్టి, సూపర్ బజారు కొన్నది స్వచ్ఛమైన నూనె అని

- కొరవ 8 వ పేజీలో


## ముత్యాలమ్మ జాతర

గూడూరు తాలూకా, తూర్పు కనుపూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతర తే 31—3—81 ది మంగళవారము రాత్రి శ్రీ అమ్మవారి నిలుపుతో ప్రారంభించి, తే 2—4—81 ది రాత్రి శ్రీ అమ్మవారి వెళ్ళనంపడముతో ముగియును. కాన భక్తులెల్లరు విచ్చేసి, తమ మ్రొక్కుబడులు చెల్లించుకోవలసినదిగా కోరుచున్నాము.

సింహాద్రి బ్రదర్సు.

## జాండీస్ (పసిరికలు), లివర్ మరియు స్ప్లీను వ్యాధులకు-

## జమ్మివారి లివర్‌క్యూర్



ఈ దిగువ పేర్కొనబడిన పట్టణములలో

జమ్మివారి డాక్టరు ప్రతినెలా ప్రత్యేక తేదీలలో మకాంచేసి, పై వ్యాధులకు తగు సలహాలను, ఔషధములను యిచ్చెదరు. వారిని సంప్రదించి, వ్యాధి నివారణ పొందగలరు.

(1) నెల్లూరు — 4 వ తేది — పగలు 9 గం. నుండి 12 గం. వ. — అజంతా హోటలు ట్రంకురోడ్డు

(2) తిరుపతి — 5 వ తేది — పగలు 9 గం. నుండి 12 గం. వ. సా. 2 గం. నుండి 4 గం. వరకు — హోటల్ భీమాస్ అనెక్స్, రథంవీధి

— హెడ్ ఆఫీసు —

జమ్మి ఫార్మస్యూటికల్స్

—మార్కెటింగ్ డివిజను—

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

" జమ్మి బిల్డింగ్స్ "

63, రాయపేట హైరోడ్, మద్రాసు-600 004. ఫోన్- 3729

- కావలయును -

అనుభవము యున్న సేల్స్‌మెన్

సేల్స్ గరల్ కావలయును.

మదినా వాచ్ కంపెని

హెచ్. యం. టి. ఏజన్సీస్.

ట్రంకురోడ్డు - నెల్లూరు. ఫోన్ : 1345



# Y. M. C. A.

OLD BOYS' ASSOCIATION, INDUKURPET

Y. M. C. A. Institutional Complex

మరియు షష్ఠిపూర్తి పథకములు చర్చించుటకు ఇందుకూరుపేట Y.M.C A బోర్డింగ్‌లో చదివిన పాతవిద్యార్థుల సంఘము స్థాపించుటకు వారివారి అడ్రసులతో, వివరములను ఈ క్రింతివారికి తెలుపప్రార్థన. 1988 జూన్ మాసంలో సమావేశం జరుపబడును.


R. BHAKTAVATSALA DOSS,
Senior Secretary,
Y. M. C. A. Rural Centre,
Indukurpet, Nellore Dist.



# ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు

# Allwyn

**There's no other fridge quite like it.**




165 లీటర్స్ ప్రిన్స్ అసలు ధర 632./-. తగ్గింపు ధర 5190/-
(అన్ని పన్నులతో కలిపి)

INSTALLATION & DOOR DELIVERY
FREE OF CHARGE

నెల్లూరు జిల్లాకు అథరైజ్డ్ డీలర్లు మరియు సర్వీస్ కాంట్రాక్టర్స్.

42 సంవత్సరాలుగా ప్రజాభిమానాన్ని చూరగొన్న సాయినాథన్ వారి అనుబంధ సంస్థ.

బాబు ఎలక్ట్రానిక్స్

నెల్లూరు - ఫోన్ : 1212 & 78.


# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### ఏటికి నీరు

తుంగభద్ర నీరు వచ్చాయి: వాటితో పాటు ఏటికి నీరువచ్చాయి. ఐతే ఏవీ సకాలంలో రాలేదు.

తుంగభద్ర నీరు 250 క్యూసెక్కులు వచ్చాయని లోయినవారం రాశాము. కాదు; 500 క్యూసెక్కులు వచ్చాయి. కలెక్టరు శ్రీ మునిరత్నం 21 వేది స్వయంగావెళ్ళి, ఆత్మకూరు ప్రాంతాల్లో అడ్డుకట్టలు తొలగింపజేసి, ప్రవాహానికి ఏ ఆటంకాలూ లేకుండా చేసేసరికి 500 క్యూసెక్కుల నీరు జలజలమంటూ దూకాయి. వాటిలో కనిగిరి రిజర్వాయరుకు 250 క్యూసెక్కులు; నెల్లూరు డెల్టా పాయకంకు 150, కనుపూరు కాల్వకు 100 క్యూసెక్కులు వదిలారు.

అవి అల్లా వదిలారో లేదో, ఈలోగా ఏటికి నీరు వచ్చాయి. ఈవారంలో పైన మంచివర్షం కురవడంతో ఏటికి పుష్కలంగా నీరొచ్చాయి.

ఐతే ఏమి ప్రయోజనం? ఐ.ఆర్. 20 ఇక వారం రోజుల్లో కోతకు రాబోతుండగా ఈ నీళ్ళు వచ్చాయి. వీటివల్ల దాదాపు 50, 60 వేల ఎకరాల్లోని ఐ ఆర్. 20 కి ఏమీ లాభం వుండదు, పోతే, మే, జూన్ లలో కోతకు రాబోయే పంట మాత్రం ఈ నీటితో ప్రాణాలు నిలుపుకోవడమేగాదు; బాగా లాభపడుతుందికూడా.

### శిస్తులు

భూమిశిస్తు ఏప్రెల్, మే మాసాల్లో వసూలుచేయమని ప్రభుత్వ పుత్తరువులట. నిర్బంధ పద్ధతుల అవలంబించవద్దని ఆదేశాలుకూడావట. మంచిది.

కాని పండినవాళ్ళు మాత్రం కట్టటలేదట; రెమిషన్ పరిమితికి మించి పండకుంటే కట్టవనిలేదట; పూర్తిగా ఫీల్డ్ పాయింట్ల క్రింద పండించుకున్నా, కాల్వ నీరు ఒక్కతడి పారివున్నా, కట్టాలట. అంటే రైతులను కరణాల దయాదాక్షిణ్యాలో వదిలిపెడుతున్నారట అన్యాయం.

ఈ సంవత్సరం మొలగొలుకు 40 శాతం విస్తీర్ణంలో కూడా సాగుకాలేదు; ఆ 40 శాతంలోకూడా ఎక్కువభాగం ఫీల్డ్ పాయింట్ల క్రిందనే. ఆధారంలేని పైరు ఎండిపోయింది. మొలగొలుకు సాగుకాని విస్తీర్ణంలో ఐ. ఆర్. 20, 2505 వంటి పైర్లు వేశారు. అవి ఎండి, వరక పాటిక పరిమితం వచ్చేట్టుంది. రెండుకార్లకు వ్యవసాయ ఖర్చులు భరించి, ఒక కారులో నైనా అర్థపరితంగాని రైతును శిస్తుఅడగడానికి ప్రభుత్వానికి నోరు ఎట్లా ఆడుతుంది? రెవిన్యూ మంత్రిగారూ, ఆలోచించండి!

### పెళ్ళకూరు

కోస్తాంధ్ర అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి 28 తేదీ రాబోతున్నారు. ఆ రోజున కోవూరు, కావలి, 29 తేది కొడవలూరు, విడవలూరు, రాత్రికి జి. టి. ఎక్స్‌ప్రెస్.

### మైపాడు యువతిశవం- ప్రమాదపు చావేనట!

నెలా పదిరోజుల క్రితం మైపాడు బీచ్‌లో తేలిన రాజేశ్వరి అనే యువతి శవంకేసు ఎక్కడవేసినగొంగళి అక్కడే అన్నట్లు వుంది. శవాన్ని గుర్తించి ఇన్నాళ్ళయినా ఒక్కర్నీ అరెస్టు చేయలేదు. ఏడుగురిని అనుమానితులను మాత్రం విచారణచేసి వంపేశారట. అంతేకాదు, దీనిని ప్రమాదపుచావుగా నిర్ధారించినట్లు కూడా తెలుస్తున్నది. అంటే విచారణకే స్వస్తిచెప్పబోతున్నారన్నమాట.

దీనిని ప్రమాదపుచావుగా కొట్టిపారేయడం మాత్రం సబబుకాదు. మైపాడు వద్ద స్త్రీలు సముద్ర స్నానానికిపోయి ప్రమాదంలో చిక్కుకోవడం ఎన్నడూ జరగలేదు. అసలంతటి అలలతాకిడి అక్కడవుండదు. అంతేకాదు, ఇది ప్రమాదపు చావుకాదు; హత్య అనే పదంటికి ఆధారాలు లేకపోలేదు మొత్తం సంఘటనలన్నీ పరిశీలిస్తే. ఇదంతా ఏదో మిస్టరీగాకూడా కన్పిస్తున్నది. అటువంటప్పుడు దీన్ని ప్రమాదపుచావుఅని ఒక్కమాటలో కొట్టిపారేయడం ఏమిటి? మరింతలోతుగా నిదారణ జరపవలసిన అవసరం వుంది.

### భూగర్భంలో కరెంటు లైన్లు

టౌన్ కోర్ట పైన చిందరవందరగా, దిక్కుదారాలమూసిరి వుండిన కరెంటు లైన్లన్నింటిని ఎస్. ఇ. శ్రీ వి. వి. రెడ్డి క్రమబద్ధం చేయించారు. రోడ్డు పైన అడ్డంగాపోయే పైలన్నింటిని భూగర్భానికి దించారు. ఇప్పుడు ప్రధానవీధులపైన ఎక్కడా కరెంటువైర్లు లేవు. అందువల్లనే ఈ ఏడాది రంగరిలేసుకు కరెంటు విలపాక్సిని పనే లేకుండాపోయింది. లేదు లేకాదు, ఎత్తుగా వస్తువుల వేసుకొనిపోయే లారీలకుకూడా హాయిగా వుండివ్వడు. సంతోషం.

### దొంగతనానికిపోతే చావు ఎదురైంది!

బడెవాయి పెరకపాలెంలో 31 తేది రాత్రి జరిగింది. నలుగురైదుగురు కలిసి కరెంటు దొంగిలించడానికి పొలాల్లోకి వెళ్ళినట్లున్నారు. ఒకరిద్దరు పైకి ఎక్కి తీగ కత్తిరించారట, అది క్రిందవున్న ఒకడి మీద పడిందట. అంతే. అతను అక్కడికక్కడే చచ్చిపోయాడు.

దారుణమేమిటంటే, చచ్చినవాణ్ణి చచ్చినట్టే వదిలేసి, మిగతావాళ్ళు కాలికి బుద్ధి చెప్పారు. అతనెవరైందీకూడా యింతదాకా తెలలేదట.

### మరణాలు

అడ్వొకేట్ శ్రీ కె. శంకరరెడ్డి(40) 21 తేది మరణించారు. కొన్నాళ్ళ తీవ్రమైన మధుమేహంతో మంచంపట్టి, ఇక కోలుకోవచ్చునను కొంటున్న దశలో హఠాత్తుగా మృత్యువు కబళించుకపోయింది పాపం.


శంకరరెడ్డి సహృదయతకు, సౌమ్యవర్తనకు, సజ్జనత్వానికి మారు పేరు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ, సరదాగా వుండేవాడు. చిన్నవయస్సులోనే బాగా వృద్ధికొచ్చిన న్యాయవాది. పదేళ్ళలో వచ్చే టౌనులోని ఏ సీనియర్ లాయర్‌కూ తీసిపోనంతటి ప్రాక్టీసు సంపాదించుకోగల్గాడంటే, అది శంకరరెడ్డి పరిశ్రమకు, పట్టుదలకు, మంచితనానికి, నిజాయితీకి చిహ్నంగా చెప్పవచ్చు. ఏనాటికైనా నెల్లూరు బార్ లీడర్ అవుతాడనిపించుకున్న శంకరరెడ్డి మొగ్గలోనే రాలిపోవడం న్యాయవాదసమాజానికే తీరనిలోటు.

శంకరరెడ్డికి భార్య; ముక్కుపచ్చలారని ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

• • •

ఇంకోవు మిత్రుడు శ్రీ దప్పూరు ముద్దుకృష్ణారెడ్డి గుండెపోటుతో 6 తేదీ హఠాత్తుగా మరణించారు. పెద్ద వయస్సు కాదు. అయినా మృత్యువుకు అవన్నీ ఏమిలెక్క?

—కొరవ 7 వ పేజీలో

ఫోన్ : 1234

# 5% నుంచి 30% వరకు తగ్గింపు ధరలు

# పినాకిని ఉగాది పిలుపు

వచ్చె వచ్చె ఉగాది పర్వదినం – మీకు తెచ్చె నూతన జీవనం
ఇచ్చె ఇచ్చె పినాకిని కుటుంబం – మీరు మెచ్చే తగ్గింపు సౌకర్యం

నిత్యనూతనత్వంతో దినదినాభివృద్ధి చెందుతూ
మీ ప్రేమాభిషేకంతో విరాజిల్లుతున్న

# పినాకిని సూపర్ మార్కెట్

నూతన సంవత్సర సందర్భమున మీకిచ్చే చిరుకానుక

టెక్స్‌టైల్స్, రెడిమెడ్, బెడ్‌షీట్స్, ప్రొవిషన్స్, కాస్మొటిక్స్, స్టీల్ సామాను, పింగాణి పాత్రలు, ఫుట్‌వేర్, సూట్ కేసులు, ప్లాస్టిక్ సామాన్లు, కంటిఅద్దములు, నావల్టీస్, ప్రెజెంటేషన్ ఆర్టికల్స్ టాయిస్, హౌస్ హోల్డు అప్లయన్సెస్, ఫర్నిచరు, స్టేషనరీ మొదలగు అన్నిరకముల వస్తువులపై

**ఈ సౌకర్యం 28-3-81 నుండి 6-4-81 వరకు మాత్రమే**

ఉగాది శుభాభినందనలతో

—పినాకిని కుటుంబం, నెల్లూరు.




జననం : 6—4—1940 నిర్యాణం : 21—3—1981

కనుమూరు శంకరరెడ్డి, B. A. BL.

అడ్వకేటు - నెల్లూరు.

# ●●● శ్రద్ధాంజలి

మా హృదయాలలో నిల్చిన ఆరాధ్య మూర్తి
అచిర కాలంలోనే అందరి మన్ననలు పొందిన అడ్వొకేటు.

## కనుమూరు శంకర రెడ్డిగారు

21-3-81 తేది శనివారం పరమాత్మకు చేరువైనారు.
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

- వారి ఉత్తరక్రియలు -

31-3-81 తేది మంగళవారం నిలుపు
1-4-81 తేది బుధవారం ఎత్తువేపు

నెల్లూరు జేమ్సుగార్డెనులో మా స్వగృహమున
జరుగును.

కనుమూరు సుగుణమ్మ (భార్య)
రఘు, మురళి (కుమారులు) హైమావతి (కుమార్తె)
పుచ్చలపల్లి శేషురెడ్డి, కామమ్మ (అక్క–బావ)